www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 7 జులై 2023

5

అన్నమయ్య



శ్రీహరికోటకు స్పెషల్ బస్సు ఏర్పాటు

- ఆర్‌టిసి డిపో మేనేజర్ ధనుంజయ

రాయచోటి టౌన్: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రాజెక్ట్ మిషన్ చంద్రయాన్ 3 చంద్రుడిపై మరిన్ని పరిశోధనలను సాగించడానికి చేపట్టిన ప్రాజెక్ట్ పూర్తి అయిందని, దీన్ని వీక్షించడానికి ఈనెల 13 న శ్రీహరికోటలో మధ్యాహ్నం రెండున్నర గంటలకు రాకెట్ ప్రయోగిస్తున్న సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ స్పెషల్ బస్సును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ధనుంజయ తెలిపారు. గురువారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 13న దయం 8 గంటలకు శ్రీహరికోట, జూ పార్కు, సైన్స్ వేర్ కోసం స్పెషల్ ఎక్స్‌ప్రెస్ బస్సు ఏర్పాటు చేశామని రాను పోను బస్సు చార్జీ రూ.700 అన్నారు. అంతరిక్ష కేంద్రం నుంచి ముందుగా అనుమతి పొందామని విజ్ఞాన పరంగా విద్యార్థులకు ప్రజలకు మంచి సదవ అవకాశం ఆర్‌టిసి కల్పిస్తోందని అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9959225776, 9346728278, 9959213821 లేదా రిజ్వేషన్ కౌంటర్ 8885177798లో సంప్రదిం చాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లలిత, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కళావతి, విజయ్ పాల్గొన్నారు.

గండికోటకు 'ఒబెరాయ్'తో కొత్తకళ



- సిఎం పర్యటనకు పనులు ముమ్మరం
- 50 ఎకరాల భూమిలో 120 విల్లాలు
- రూ.250 కోట్ల పెట్టుబడులు
- రోప్‌వే పూర్తితో పాటు అభివృద్ధి వరాలు కురిపించేనా ?

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఎపి సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లాలో ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రం గండికోటకు ఒబేరాయ్ హోటల్స్‌తో మరింతగా పర్యాటక కళ పెరగనుంది. ఈ పర్యాటక కేంద్రంలో ఆతిథ్య రంగంలో దేశంలోనే పేరెన్నిగన్న ఒబెరాయ్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ ఏకంగా రూ.250 కోట్లను పెట్టుబడిగా పెట్టనుంది. ఈ నిధులతో గండికోటలో 120 విల్లాలను ఆ సంస్థ నిర్మించనుందని ఇందుకోసం ఆ సంస్థకు అవసరమైన 50 ఎకరాలను ప్రభుత్వం 99 ఏళ్లపాటు లీజుకు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకు గండికోట పర్యాటక ప్రాంతంలో హోటల్స్ నిర్మించేందుకు అవసరమైన స్థలాలను పరిశీలించేందుకు ఇటీవలే ఒబెరాయ్ సిఇఒ అర్జున్‌సింగ్ తన ప్రతినిధి బృందంతో నాలుగు దఫాలుగా వచ్చి జిల్లా అధికారులతో కలిసి ఆయన గండికోట ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో తమ ప్రాజెక్టు ఏర్పాటుకు అనుగుణంగా ఉన్న స్థలాన్ని అర్జున్‌సింగ్ గుర్తించగా, అదే ప్రాంతంలోని 50 ఎకరాలను ఒబెరాయ్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం లీజుకు ఇచ్చింది. గండికోటను ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే ఈ లీజుకు అనుమతి ఇచ్చిందని తెలుస్తుంది. అందులో భాగంగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 7,8,9 తేదీలలో జిల్లా పర్యటన ఉండటంతో గండికోటలో ఒబేరాయ్ హోటల్స్‌కు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే జిల్లా స్థాయి అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. హెలికాప్టర్ దిగేందుకు హెలిప్యాడ్ ను, శంకుస్థాన చేసే ప్రాంతాన్ని పరిశీలించి అక్కడే సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

జిల్లాలో ఉన్న గండికోట గ్రామం పెన్నా నది ప్రక్కన ఉన్న అద్భుతమైన లోయకు నిలయం. గండికోట లోయను కాన్యన్ అని కూడా పిలుస్తారు. ఈ సహజ నిర్మాణం తరచుగా యుఎస్‌ఎలోని అరిజోనాలోని గ్రాండ్ కాన్యన్‌తో పోలి ఉంటుంది. రెండింటినీ పోల్చడం సరైంది కానప్పటికీ, గండికోటకు ఒక చరిత్ర ఉంది. దాని స్వంత ప్రత్యేక లక్షణాలతో ప్రజాదరణను పొందుతోంది. హోటల్స్‌తోపాటు రోప్ వే పనులను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఆదివారాలు, సెలవులు, పండుగల ప్రత్యేక రోజులలో గండికోట పర్యటకులతో కిక్కిరిసి పోతుంది. అలాంటి పర్యాటక ప్రాంతంలో సరైన పార్కింగ్ కానీ, టాయిలెట్స్ కానీ, ఇతర మౌలిక వసతులు లేవనేది జగమెరిగిన సత్యం. ముఖ్యమంత్రి హోదాలో గండికోటకు జగన్ మోహన్ రెడ్డి రావడం తొలి సారి. ఈ అద్భుత కోటను చూసి మరిన్ని అభివృద్ధి పనులకు, గండికోట గ్రామ పంచాయితీ అభివృద్ధికి వరాలు కురిపించాలని స్థానికులు కోరుతున్నారు.



ముఖ్యమంత్రి సభకు ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

'అర్జీదారులకు మెరుగైన సేవలు'

ప్రజాశక్తి - రాయచోటి

జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా అర్జీదారులకు మెరుగైన సేవలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం, రీసర్వే, పంచాయతీ రాజ్, వ్యవసాయం తదితర అంశాలపై అన్ని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాయచోటి కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జగనన్న సురక్షకు సంబంధించి వచ్చిన అర్జీలకు టోకెన్స్ రైజ్ చేసి వాటికి సర్వీసు రిక్వెస్ట్ రూపంలో నమోదు చేసి అర్జీదారులకు మెరుగైన సేవలు అందజేయాలన్నారు. ఇప్పటి వరకు 15 లక్షల టోకెన్స్ రైజ్ కాగా 13 లక్షల సర్వీసు రిక్వెస్ట్ నమోదు చేసి 11 లక్షల దరఖాస్తులను అప్రూవ్ చేశారన్నారు. జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించినప్పుడు సదరు క్యాంపుల ఫొటోస్ తీసి అప్లోడ్ చేయాలన్నారు. జగనన్నకు చెబుదాంకు సంబంధించి ఎక్కువ శాతం రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్ (ఎనర్జీ), మున్సిపాలిటీ, హోమ్‌శాఖలకు నుంచి ఎక్కువ దరఖాస్తులు వస్తున్నాయని వాటిని బియాండ్ ఎస్‌ఎల్‌ఎకు వెళ్లకుండా పరిష్కరించాలన్నారు. పంచాయతీ రాజ్‌కు సంబంధించి నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల వారీగా సమీక్షలు నిర్వహించుకొని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రీసర్వే ఫేజ్-2 గ్రామాలకు సంబంధించి నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ శాఖకు సంబంధించి పిఎం కిసాన్ ఇకెవైసి అథెంటికేషన్ జూలై 31వ తేది నాటికి పూర్తి చేయాలని అందుకు గాను వ్యవసాయ కార్యదర్శి, వాలంటీర్, విలేజ్ సెక్రటరీలు పిఎం కిసాన్ ఇకెవైసి అథెంటికేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి జగనన్న చేయూత, జగనన్న ఆసరా పథకాల ద్వారా రైతులకు మంజూరు చేసిన పశువుల నుంచి సేకరించిన పాలను పలు జిల్లాలో ఏర్పాటు చేసిన అమూల్ కేంద్రాలకు అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టరు వైఎస్ఆర్ పశు సంచార వాహనాల ద్వారా గ్రామాలలోని పశువులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చినా టోల్ ఫ్రీ నెంబర్ 1962కు ఫోన్ చేయడం ద్వారా మెరుగైన సేవలు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి గ్రామాలలోని నిరుపేద ఎస్‌సి, ఎస్‌టి వారికి ఉపాధి కల్పించేలా చూడడంతో పాటు శిబిన్న ప్రతిభావంతులకు కూడా ఉపాధి హామీ పనుల్లో భాగస్వామ్యం చేయాలన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

వైభవంగా చక్రస్నానం

ధ్వజావరోహణంతో ముగిసిన సౌమ్యనాథుడి బ్రహ్మోత్సవాలు



స్వామివారికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

ప్రజాశక్తి-నందలూరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక ప్రముఖ వైష్ణవ క్షేత్రంగా పేరు గాంచిన శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ సౌమ్యనాథ స్వామి ప్రత్యేక అలంకరణలో వసంతాలు చల్లుకుంటూ మేళ తాళాలు, డప్పు వాయిద్యాలు, కోలాటాలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ గ్రామంలో విహరించారు. ఈ నేపథ్యంలో భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. వేద పారాయణులు సంతోష్ కుమార్ శర్మ, అలంకార్ బట్టర్, మయూరం రఘు స్వామి, రుత్వికులు నవ కలశ స్థాపన, స్తపనం తోపాటు విశేష పూజలు నిర్వహించి, అనంతరం భక్తిశ్రద్ధలతో సుదర్శన చక్రత్తాళ్వార్లకు కోనేరులో చక్రస్నానమాచరించారు. రాత్రి ఏడు గంటలకు ధ్వజావరోహణంతో కుంభ ప్రోక్షణ చేసి ముక్కోటి దేవతలను యధా స్థానాలకు పంపించారు. అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిష్టగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయాన్ని శోభాయ మానంగా, పచ్చటి తోరణాలు, పుష్పాలు, విద్యుత్ కాంతులతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సునీల్ కుమార్ స్వామి, సాయి కృష్ణశర్మ, సుమంత్ శర్మ, బాలస్వామి, టిటిడి డిప్యూటీ ఇఒ నటేష్ బాబు, సూపరిండెంటెంట్ వెంకటేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్ కుమార్, ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, ఆర్‌టిసి మాజీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, ఆలయ మాజీ చైర్మన్లు పల్లె సుబ్రహ్మణ్యం, అరిగెల సౌమ్యశ్రీ చంద్రనాథ్, గ్రామ పెద్దలు గంటా వాసుదేవయ్య, చక్రాల రామసుబ్బన్న, జంగం శెట్టి సుబ్బయ్య, బూసెట్టి వెంకటసుబ్బయ్య, టిటిడి విజిలెన్స్ అధికారులు, స్థానిక పోలీసులు ఆలయ బోయలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రజాశక్తి-కడప/వేంపల్లె/పులివెందుల టౌన్

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కడప జిల్లాలో ఈ నెల 8, 9,10వ తేదీ వరకు మూడు రోజుల పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను కడప జిల్లా కలెక్టర్ విజయ్‌రామరాజు, ఎస్‌పి అన్బురాజన్ గురువారం పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో గురువారం వారు పర్యటించారు. కడప నగర పర్యటన నేపథ్యంలో ఆర్ట్స్ కళాశాలలోని హెలిప్యాడ్, రాజీవ్ మార్గ్, పార్క్, ఎయిర్‌పోర్ట్, కొప్పర్తి పారిశ్రామికవాడలోని అల్ డిక్సన్ టెక్నాలజీస్ పరిసర ప్రాంతాల్లో పరిశీలించారు. అనంతరం వేంపల్లె మండలంలోని ఇడుపులపాయలో వైఎస్ఆర్ ఘాట్, ముఖ్యమంత్రి నివాసం, ప్రేయర్ హాల్, ఆర్కేవ్యాలీ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పులివెందులలో మున్సిపల్ కార్యాలయ ఆవరణంలోని ముఖ్యమంత్రి ప్రారంభించబోయే నూతన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని, నగరవణాన్ని, గరండాల వంక బోటింగ్, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యాలయ భవనాన్ని, హాకీ స్టేడియం, వైఎస్ఆర్ క్రికెట్ స్టేడియం, తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పాసులు ఉన్న వారిని మాత్రమే అనుమతిస్తామని పేర్కొన్నారు. చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రతా చర్యలపై పోలీసు అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎఆర్ ఎఎస్‌పి ఎస్.ఎస్.ఎస్.వి.కృష్ణారావు, కడప, పులివెందుల డిఎస్‌పిలు ఎం.డి.షరీఫ్, వినోద్ కుమార్, ఎస్‌బి సిఐ రాజాప్రభాకర్, పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్‌రెడ్డి, ఆర్‌డిఒ వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఎ పీడీ యధుభూషన్‌రెడ్డి, వేంపల్లె జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి, పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డి, కమిషనర్ నరసింహారెడ్డి, రెవెన్యూ, పోలీసులు అధికారులు పాల్గొన్నారు.



పులివెందులలో సిఎం జగన్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కడప జిల్లా కలెక్టర్, ఎస్‌పి



భువనేశ్వర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

పర్యావరణ చట్టాలు పటిష్టంగా అమలు : 'గడికోట'

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

పర్యావరణ చట్టాలను పటిష్టంగా అమలు చేసినప్పుడే సమాజానికి మంచి జరుగుతుందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. అఖిల భారత ఫారెస్ట్ సర్వీసు పరీక్షల్లో ఆల్ ఇండియా స్థాయిలో 31వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు సాధించిన నారా భువనేశ్వర్‌ను స్థానిక వైసిపి కార్యాలయంలో శ్రీకాంత్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారిగా సేవలు అందించే అవకాశం రావడం అదృష్టంగా భావించాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకొని రాష్ట్రానికి సేవలందిం చాలని అభిలశించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్స్ రాష్ట్ర డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, నారా భువనేశ్వర్ దంపతులు, ప్రముఖ డాక్టర్ రేవూరి ధరణి కుమార్ దంపతులు, మాజీ బిసి కార్పొరేషన్ డైరెక్టర్ మల్లూరు రెడ్డివరప్రసాద్ పాల్గొన్నారు.

ర్యాంకర్‌ను అభినందించిన 'సుగవాసి'

ఇండియన్ ఫారెస్ట్ సర్వీసు పరీక్షల్లో ఆల్ ఇండియా స్థాయి లో 31 వ ర్యాంకు, రాష్ట్ర స్థాయి లో 2 ర్యాంకు సాధించిన నారా భువనేశ్వర్ టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అభినందించారు. గురువారం టిడిపి కార్యాలయంలో శాలువ కప్పి శ్రీవేంకటేశ్వర స్వామి వారి చిత్ర పటాన్ని ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారిగా పర్యావరణ చట్టాలను పటిష్టంగా అమలు చేసినప్పుడే నిజమైన సంతృప్తి కలుగుతుందన్నారు. సొంత రాష్ట్రానికి సేవ అందించే అవకాశం రావడం అదృష్టమన్నారు.

ఇంజినీరింగ్ కళాశాల మంజూరు

ప్రజాశక్తి - రాయచోటి

రాయచోటి-కడప రోడ్డులో బండపల్లి వద్ద నూతనంగా ఇంజినీరింగ్ కళాశాల మంజూరైనట్లు శివ బిఎస్‌సి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ మన్నూరు భాస్కర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది నుంచే తమ కళాశాలలో సిఎస్ఇ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఇసిఇ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఇఇఇ కోర్సులు మంజూరైనట్లు తెలిపారు. భవనానికి సంబంధించిన తరగతి గదులు, ల్యాబ్ , ఇతర గదులు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. బి.టెక్ , ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కోర్సును ప్రవేశ పెట్టా మన్నారు. రాష్ట్రంలో ఏడాది కిందటే ప్రవేశపెట్టిన బిటెక్ కోర్సులలో వీటిని చాలా డిమాండ్ ఉందని చెప్పారు. బి.టెక్ కంప్యూటర్ సైన్స్‌లో రాష్ట్రాలతో పాటు దేశాల్లో కూడా మంచి ప్రాముఖ్యత ఉంది అన్నారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియం చేసుకోవాలని కోరారు.

మామిడి రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-పీలేరు

మామిడి తోటల్లో కోత అనంతరం తీసుకోవాల్సిన పద్ధతులపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు తెలిపారు. గురువారం మండలంలోని తలుపులలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మామిడి పంట కోసిన తర్వాత చెట్లకు 20 రోజులు విశ్రాంతినిచ్చి, మామిడి తోటల్లో అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలను, తెగులు ఆశించిన కొమ్మలను కత్తిరించి సూర్యరశ్మి చెట్టుకు బాగా తగిలేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కత్తిరింపులు చేసిన తర్వాత మామిడి చెట్లపై బ్లైటాక్స్ అనే మందు ద్రావణాన్ని లీటరు నీటికి మూడు గ్రాములు, అలాగే అసిఫేట్ అనే మందును 1.5 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. ఈ విధంగా చేసినట్లైతే మామిడి తోటల్లో మంచి దిగుబడి, చీడపీడల ఉధృతి తగ్గించడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బోదేషావలి, ఉద్యాన శాఖ అధికారి సుకుమార్‌రెడ్డి, రైతు భరోసా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు

వాలంటరీ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మున్సిపాలిటీ పరిధిలోని వాలంటరీ పోస్టులకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గంగా ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. నగరంలోని పలు సచివాలయాల పరిధిలో వాలంటీర్ల పోస్టులకు ఖాళీలు ఏర్పడ్డంతో ఇటీవల అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు స్వీకరించారు. అభ్యర్థులకు మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఆరుగురు వాలంటరీ పోస్టులకుగాను 12 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో మౌఖిక పరీక్షకు ఎనిమిది మంది అభ్యర్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాధా, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థికి ప్రశంసా పత్రం ఇస్తున్న డిఇఒ శ్రీరామ్ పురుషోత్తం

సేవా భావాన్ని అలవర్చుకోవాలి : డిఇఒ

ప్రజాశక్తి- రాయచోటి

విద్యార్థులు చదువుతోపాటు సేవా భావారింర కూడా అలవర్చుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం పేర్కొన్నారు. గురువారం డైట్ కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర అకాడమిక్ ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ సంస్థ అధినేత చెంచు వేణుగోపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులను అభినందించారు. ఎంతోమంది పేద కుటుంబాల నుంచి వచ్చి ఉన్నత స్థాయికి ఎదిగినటువంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని జీవితంలో తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. పిఆర్‌టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ రాయచోటి తాలూకాలోని ప్రతి మండలం నుంచి ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ. 5,116 , ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ. 4,116 , తృతీయ స్థానంలో నిలిచినవారికి రూ. 3116 చొప్పున ఆరు మండలాల నుంచి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఆర్య కుమార్,ఐ ఈ డి కోఆర్డినేటర్ జనార్ధన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి

- మెగా జాబ్ మేళాలో డిఐసి జిఎం నాగరాజు

ప్రజాశక్తి-పీలేరు

ఉపాధి పొంది ఉపాధి కల్పించే స్థాయికి ప్రతి ఒక్కరూ ఎదగాలని జిల్లా పరిశ్రమల సంస్థ జనరల్ మేనేజర్ నాగరాజు యువతనుద్దేశించి అన్నారు. గురువారం పీలేరు సిఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన మెగా జాబ్ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు పూర్తయ్యాక ఉద్యోగ జీవితం గడిపితే వ్యక్తిగత, సామాజిక, ఆర్థిక క్రమశిక్షణ అలవడుతుందని, తద్వారా జీవితంపై పట్టు దొరుకుతుందన్నారు. ఉద్యోగులుగా ఏ సంస్థలో చేరినా కేవలం ఉద్యోగిగానే మిగిలి పోకుండా, ఆయా సంస్థల నిర్వహణ తీరు, తోటి ఉద్యోగుల పనితీరు, సంస్థల నిర్వహణకు కావాల్సిన వనరుల సమీకరణ, సంస్థల ఉత్పత్తుల మార్కెటింగ్ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని ఆకళింపు చేసుకోవాలన్నారు. ఆ తరువాత స్వంతంగా సంస్థలు ఏర్పాటు చేసుకుని పది మందికీ ఉపాధి కల్పించేందుకు స్వంతంగా ఎదగాలని ప్రయత్నించే యువతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక స్వయం ఉపాధి రంగాల్లో శిక్షణ తోపాటు, ఆర్థిక తోడ్పాటు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. నేడు ప్రపంచాన్ని శాసిస్తున్న అనేక సంస్థలు ఒకప్పుడు అంకుర సంస్థలుగా ప్రారంభమయ్యాయని, వాటి వ్యవస్థాపకుల అకుంఠిత దీక్ష, కఠోర శ్రమ కారణంగానే అవి ఎదగాయని, ఆ రెండు లక్షణాలు పుణికిపుచ్చుకుంటే ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక అవకాశాలు ఎదురుచూస్తున్నాయని తెలిపారు. సొంత లాభం కొంత మాని తన పూర్వీకుల ప్రాంతానికి ఏదైనా మేలు చేయాలన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, బెంగళూరు పట్టణాల్లోని సుమారు 50 జాతీయ, అంతర్జాతీయ సంస్థలను పీలేరుకు రప్పించి మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసిన చెన్నై సిపిఐ డైరెక్టర్ అయ్యల రెడ్డికిరణ్ ను ఆయన అభినందించారు. కేవలం తమ కళాశాల విద్యార్థులకే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు మేళాలో పాల్గొనే అవకాశం కల్పించిన సిఎస్ఆర్ కళాశాల కరస్పాండెంట్ చింతల విజయభాస్కర్ రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం టిసిఎల్, ఐసిఐసిఐ, రాజ్ గ్రూప్స్, అమరరాజా, ఆదిత్యా బిర్లా, హెల్దీబీ ఫైనా నియల్ సర్వీసెస్, ముత్తూట్ గ్రూప్, హిందూజా, అపోలో, క్యాలిబర్ వంటి సంస్థలు వివిధ ఉద్యోగాలకు నిర్వహించిన ఇంటర్వ్యూలలో 310 మంది ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో రాజ్ గ్రూప్స్ సిఇఒ రాజ్, పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, సిసిఐ డైరెక్టర్ అయ్యల రెడ్డి కిరణ్, సిఎస్ఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చింతల విజయభాస్కరరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ లావణ్య, డ్యాబ్ సభ్యుడు బోదేషావలి, వివిధ సంస్థల హెచ్‌ఆర్‌లు గోపి, రాజేశ్, సత్యమూర్తి, గంగరాజు, కిరణ్, రాజేంద్ర, వినయ్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. మెగా జాబ్ మేళా ముగింపు కార్యక్రమంలో స్థానిక సిఐ మోహన్‌రెడ్డి పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అతిథులకు జ్ఞాపికలు అందించి అభినందించారు.



మాట్లాడుతున్న డిఐసి జిఎం నాగరాజు

బిసిలను మభ్యపెడుతున్న పార్టీలు : బిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

బిసిలను వైసిపి, టిడిపి మభ్యపెడుతున్నాయని బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ అన్నారు. విజయవాడలో 9వ తేదీన తలపెట్టిన బిసిల సమస్యలపై బహుజన్ సమాజ్ పార్టీ రౌండ్‌టేబుల్ సమావేశానికి సంబంధించిన కరపత్రాలను గురువారం స్థానిక కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 76 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో కాంగ్రెస్, బిజెపి, టిడిపి, వైసిపిలు బిసిలను ఓట్ల యంత్రాలుగా చూసారే తప్ప, వారిని ఎక్కడ కూడా రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసిన పరిస్థితి లేదన్నారు. నిజంగా బిసిల పట్ల చిత్తశుద్ధి ఉండి ఉంటే నేటికీ ఎందుకు దేశంలో గాని, రాష్ట్రంలో గాని బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు లేవు, విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు లేవని ప్రశ్నించారు. ఈ ఒక్క అంశమే బిసిల పట్ల ఈ రాజకీయ పార్టీల చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. ఈ దేశంలో బిసిల కోసం పనిచేసే ఏకైక రాజకీయ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బిసి రిజర్వేషన్ల కోసం రాజ్యాంగంలో ఆర్టికల్ 340 పొందుపరిస్తే వాటిని బిజెపి, కాంగ్రెస్ అమలు చేయకపోతే కాన్షీరామ్ మండల కమిషన్‌ను అమలు చేయాలని ఢిల్లీలో 48 రోజులపాటు నిర్విరామంగా ధర్నా కార్యక్రమం నిర్వహించి మండల కమిషన్ నివేదికను అమలు పరచడంలో కీలకపాత్ర పోషించారని వివరించారు. కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు రెడ్డిమోహన్, అన్సర్‌బాషా, రమణ, బాలాజీ, మహేష్, శీను, హరి, ఆనంద్, పెద్దోడు, అనిల్, రవి, మస్తాన్, మణి, శ్రావణ్ పాల్గొన్నారు.



రాజంపేట : పెంపుడు కుక్కకు టీకా వేస్తున్న పశు వైద్యులు

సంక్రమిత వ్యాధులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పశువుల నుంచి మనుషులకు సోకే సంక్రమిత వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ కె.ప్రతాప్ తెలిపారు. ప్రపంచ సంక్రమిత వ్యాధుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు, పక్షాదుల నుంచి మనుషులకు కొన్ని వ్యాధులు సంక్రమిస్తాయని, వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువుల నుంరి మశూచి, రాబిస్, ఆంత్రాక్స్, బ్రుసెల్లోసిస్ క్షయ, ఫైలేరియాసిస్ గొర్రెలు, శ్యామననెల్లోసిస్, హైడాటిడోసిన్ వంటి వ్యాధులు, గొర్రెలు, మేకలు, పిల్లులు, కుక్కల నుంచి ర్యాబిస్, ఆంత్రాక్స్, సాల్మనెల్లోసిస్, లెఫ్టో స్పైరోసిస్, లార్వా మైగ్రాన్స్, కాట్ స్క్రాచ్ ఫీవర్ వంటి వ్యాదులు, పందుల నుంచి మెదడువాపు, గాలికుంటు వ్యాధులు, గుర్రాల నుంచి ఇన్ఫ్లుయెంజా గ్లాండర్స్ వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. కోళ్లు, పక్షుల నుంచి ఇన్ఫ్లుయెంజా, క్షయ, క్లమీడియాసిస్ వంటి వ్యాధులు మనుషులకు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. పశుపక్ష్యాదుల నుండి మనుషులకు వ్యాధులు సంక్రమించకుండా ఉండాలంటే కుక్కలకు, కోళ్లకు, పశువులు, గొర్రెలు, మేకలకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఉడికించిన ఆహార పదార్థాలను తీసుకోవాలని, చనిపోయిన పశువుల కాలేబరాలను పూడ్చి పెట్టాలని, ఎలుకలను మన పరిసర ప్రాంతాలలో లేకుండా చూసుకోవాలన్నారు. దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలని దోమతెరలను వాడాలన్నారు. ప్రపంచ సంక్రమిత వ్యాధుల దినోత్సవం సందర్భంగా ప్రాంతీయ పశువైద్యశాలలో 64 కుక్కలకు ఉచితంగా యాంటీ రాబిస్ టీకాలను వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ శరత్‌కుమార్‌రెడ్డి, శ్రావణ్ కుమార్‌రెడ్డి, జెవిఒ వరదయ్య, ఎల్ఎస్ఎ బసవరాజు, హరిబాబు, రాజేంద్రప్రసాద్, జబీర్‌బాషా పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాలలో సహాయ సంచాలకులు డాక్టర్ కె.రోహిణి ఆధ్వర్యంలో 128 పెంపుడు కుక్కలకు, వీధి కుక్కలకు ఉచిత యాంటీ రాబిస్ టీకాలను వేశారు. కార్యక్రమంలో డాక్టర్ పాల్ రవికుమార్, డాక్టర్ కె.కోటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పి. విశ్వేశ్వ రరెడ్డి, సహాయ సంచాలకులు, డాక్టర్ షిరీన్ లారెన్స్, డాక్టర్ దివ్య ,వెటరినరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ ఎస్.నరసింహారెడ్డి, జూనియర్ వెటరినరీ ఆఫీసర్స్ పి.సుమలత, బి.వీరాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.



చమర్తిని సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

'చమర్తి'ని సన్మానించిన ఆర్యవైశ్యులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

నియోజకవర్గ టిడిపి నాయకులు చమర్తి జగన్మోహన్‌రాజును గురువారం మండలంలోని ఆర్యవైశ్యులు దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని 3వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి, కన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారిశాల మాజీ అధ్యక్షులు పాలప్రకాష్, కృష్ణ డ్రెస్సెస్ కృష్ణమోహన్‌ల ఆహ్వానం మేరకు వారు ఇచ్చిన తేనీటి విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రాజు మాట్లాడుతూ వృత్తి, వ్యాపార, వాణిజ్య, వ్యవసాయంలో ముందుండే ఆర్యవైశ్యులతో సమావేశం కావడం సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కల్లుగీత కార్మిక రాష్ట్రడైరెక్టర్ కొమర వెంకటనరసయ్య, జివి.సుబ్బరాజు, ఆర్య వైశ్య నాయకులు టి.మణికంత, వి.శ్రీనివాసులు, జి.హరి, ధనుంజయ, మధుసూదన్‌రావు, కృష్ణమోహన్, పోలి శివకుమార్, రామాంజనేయులు, ముస్లిం మైనారిటీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మండే కరిముల్లా, సూర్య నారాయణరాజు, వాణి, కేతా రాజశేఖర్, నాగేంద్ర, వెంకటేష్ యాదవ్, సుబ్రహ్మణ్యం, రాజేష్‌వర్మ పాల్గొన్నారు.

జగనన్నా.. ఇసుకెక్కడన్నా ?

- ఇంటి నిర్మాణానికి ఇసుక దొరక్క లబ్ధిదారుల్లో ఆందోళన

ప్రజాశక్తి-సుండుపల్లి



ఇసుక కొరతతో ఆగిన గృహ నిర్మాణం

ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు ఇసుకెక్కడ జగనన్నా అని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని బైరగుట్ట చీకటిపల్లెలో జగనన్న కాలనీలలో లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను చేపట్టారు. ఇసుక రవాణాకు అనుమతి లేకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతన్నారు. ఇసుక రవాణా అనుమతి కోసం తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించినా ప్రయో జనం లేకుండా పోయిందనా వాపోయారు. ఇంటి నిర్మాణాలను త్వరగా చేప ట్టాలని అధికారులు వత్తిడి చేస్తున్నారని లేకుండా బిల్లులు మంజూరు కావని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి, ఇసుక లేనిదే ఇంటి నిర్మాణాలు ఏవిధంగా చేపట్టాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది లబ్ధిదారులు గోడల వరకు పూర్తి చేశారని, కొంత మంది బేస్‌మట్టం వరకు పూర్తిచేశామని చెప్పారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి ఇసుక రవాణాకు అనుమతిని మంజూరు చేయాలని కోరుతున్నారు.

నూతన పెట్రోలు బంక్ ప్రారంభం

ప్రజాశక్తి-చిట్వేలి

మండల పరిధిలోని చిట్వేలి-నెల్లూరు రోడ్డు మార్గంలో డీలర్ నాగేశ్వరరావు నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారత్ పెట్రోలియం వారి స్రవంతిక ఫిల్లింగ్ స్టేషన్ గురువారం జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, నాయకులు ఎల్‌వి.మోహన్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్వేలి పట్టణానికి పెట్రోల్ బంకులన్నీ ఒకవైపునే వెలసి ఉండడం వలన కోడూరు-నెల్లూరుకి వెళ్లే వాహనదారులకు ఇది అనుకూలంగా ఉంటుందని అన్నారు. కార్య క్రమంలో పెట్రోలు బంక్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

స్థానిక సరస్వతి విద్యా మందిరం విద్యార్థులకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అత్తిరాల త్రేతేశ్వర స్వామి భక్త మండలి సంస్థ ద్వారా అత్తిరాల దేవస్థాన చైర్మన్ వెంకట సుబ్బారెడ్డి, భక్త మండలి కమిటీ అధ్యక్షులు సిద్ద లింగారెడ్డి, కార్యదర్శి పోకల ప్రభాకర్, కోశాధికారి నంద కిషోర్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. రెండవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు చదివే విద్యార్థులందరికీ ఈ పుస్తకాలను పంపిణీ చేశామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.గౌరి మాత పేర్కొన్నారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పివిసి ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎంగా సావిత్రి

వాల్మీకిపురం : వాల్మీకిపురం పివిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సావిత్రి గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సావిత్రి ఉద్యోగోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమరనాథరెడ్డి, రవీంద్రారెడ్డి, నాగరాజ పాల్గొన్నారు.

అవినీతి పాలనను సాగనంపండి : ఆర్ఆర్

ప్రజాశక్తి-చిన్నమండెం



ప్రజలతో మాట్లాడుతున్న రమేష్‌కుమార్‌రెడ్డి

అవినీతిమయమైన వైసిపి పాలనను సాగనంపి, అభివృద్ధి కోసం టిడిపిని ఆదరించాలని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం సి.పొలిమేరపల్లె పంచాయితీలో బెస్త పల్లె, కాయలోలపల్లె నిర్వహించిన ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి వైసిపి పాలనలో అవినీతి అక్రమాలు పెరిగి పోయాయని, నిత్యావసర ధరలను అధికంగా పెంచి పేదలపై భారం మోపు తుందని ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ఒక్క ఛాన్స్ అంటూ చెప్పిన మాటల మాయలో పడి మోసపోయామని ప్రజల వాపోతున్నారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్‌కు చంద్రబాబు గ్యారంటీ, ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాలలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్తున్నామని చెప్పారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేశారని ఆరోపించారు. ఉద్యో గులు తమ సమస్యలపై గవర్నర్‌కు వినతిపత్రం అందజేస్తే ఉద్యోగ సంఘాలకి ప్రభుత్వం నోటీసులు జారీ చేయడం శోచనీయమన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, సంక్షేమం పేరుతో కుడిచేత్తో ఇచ్చి ఎడమ చేతితో లాక్కుంటున్నారంటూ మహిళలు బాధలు చెప్పుకుంటూ ఉన్నారన్నారు. యువత భవిష్యత్తు టిడిపితోనే సాధ్యమవుతుందని తెలిపారు. విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించడం చంద్రబాబుకే సాధ్యమని, రాష్ట్ర భవిష్యత్ యువత చేతిలో ఉందన్నారు. యువగళం పాదయాత్రను విజయవంతం చేసేం దుకు ప్రతి ఒక్కరు కదలి రావాలని మాజీ ఎంపిపి వెంకటాద్రి శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, బోనమాల సర్పంచ్ చెన్నకృష్ణ రెడ్డి, శివయ్య, గోపాల్, జహీర్, నాగేంద్ర, శ్రీరాములు, గోపాల్, వెంకటాద్రి పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అర్హులందరికీ లబ్ధి: 'కొరముట్ల'


ప్రజాశక్తి-రైల్వే కోడూరు



లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్న ప్రభుత్వ విప్

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులకు లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని సచివాలయ-2 పరిధిలో వైసిపి నాయకులు అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా కోరముట్ల మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వ పథకాలకు అర్హులైనా రానివారికి లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో సిఎం జగన్ ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ధ్వజరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్‌రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, ఉప సర్పంచ్ తోటశివసాయి, ఎపి టూరి జం డైరెక్టర్ నాగేంద్ర, జడ్‌పిటిసి రత్నమ్మ, డిఎస్‌డిఒ రఘురాం, పట్టణ కన్వీనర్ రమేష్, ఎంపిడిఒ జాషువా, సర్పంచ్ శివయ్య, ఎంపిటిసిలు ఆంజ నేయులు, పుష్పలత, మల్లికార్జున, రవుఫ్, రాజగోపాల్, మండల శివయ్య, రత్తయ్య ,సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు. **రామాపురం :** మండలంలో కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ సూర్యనారాయణపురం, బండపల్లి పంచాయతీ వెంక టరెడ్డిగారిపల్లె గ్రామ సచివాలయాలలో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. కార్య క్రమంలో జడ్‌పిటిసి మాసన వెంకటరమణ, మండల ఉపాధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి, ఎంపిడిఒ సుస్మిత, తహశీల్దార్ అరవింద్‌కిషోర్, ఎంపిడిఒ హైదరవల్లి, బాబు, రాజారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రేఖ, నారాయణ పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** నగర పంచాయతీ పరిధిలోని మూడవ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర పంచాయతీ అకౌంట్ ఆఫీసర్ బి.రమాదేవి, డిటి మొహమ్మద్‌అన్సారి, ఆర్ఐ శ్రీనివాసులు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. **లక్కిరెడ్డిపల్లి :** సంక్షేమంలో రారాజు ముఖ్యమంత్రి వైఎస్ జగ్మోహన్రెడ్డి అని జిల్లా ఎంపిపి ల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, జడ్‌పిటిసి రమాదేవి, మాజీ ఎంపిపి రెడ్డెయ్యలు పేర్కొన్నారు. మండలంలోని దప్పెపల్లె, పందిళ్లపల్లె గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. **తంబళ్లపల్లి:** మండలంలోని రేనుమాకలపల్లి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, సర్పంచ్ మహమ్మద్‌అలీ, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ సురేంద్రనాథ్, వాటర్‌షెడ్ చైర్మన్ ప్రకాష్, చౌడేశ్వర్, విఆర్ఒ నాగరాజు పాల్గొన్నారు.

న్యాయవాదులకు రక్షణ కల్పించాలి



కోర్టు ప్రాంగణంలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

రాజ్యాంగబద్ధంగా ప్రజలకు సంక్రమించిన చట్టబద్ధమైన హక్కులను ప్రజలు అనుభవించేటట్లుగా కృషి చేస్తున్న న్యాయవాదులపై జరుగుతున్న దాడుల నుంచి రక్షణ కల్పిం చడానికి న్యాయవాదుల పరి రక్షణ చట్టాన్ని తక్షణం అమలు చేయాలని భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ డిమాండ్ చేశారు. లక్కిరెడ్డిపల్లిలోని కోర్టు ప్రాంగణంలో భారత న్యాయవాదుల సంఘం సీనియర్ న్యాయవాది చెన్నకృష్ణయ్య అధ్యక్షతన న్యాయ వాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత న్యాయ వాదుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్ మాట్లాడుతూ కక్షిదారుల మధ్య కేసులను కోర్టులో వాదన చేస్తున్నందుకు న్యాయవాదులను వ్యక్తిగతంగా చూస్తూ వారిపై దాడులు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. న్యాయవాదుల సంక్షేమ నిధికి రూ.100 కోట్లు ఇస్తామని చెప్పిన జగన్ ప్రభుత్వం కేవలం రూ.25 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని అన్నారు. న్యాయవాదులకు అందరికీ కూడా హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, 35 సంవత్సరాల పైబడిన వారికి వెల్ఫేర్ ఫండ్ కట్టుకునే అవకాశం కల్పించాలని, ప్రతి కోర్టులో మహిళా న్యాయవాదులకు మౌలిక సదు పాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఐఎఎల్ కన్వీనర్, కో-కన్వీనర్‌లుగా రాజ్ కుమార్, బివి రమణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాజ్ కుమార్, బివి రమణ, సిద్దయ్య పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నిమ్మనపల్లి



మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే నవాజ్‌బాషా పేర్కొన్నారు. గురువారం తవళం పంచాయితీలోని ఎగువపల్లి, ఉంటావా రిపల్లి, ముతకనబండ, శ్రీరాంపురం, తవళంలో స్థానిక వైసిపి నాయకులు శంకర, గంగాధర, రవి, గోపాలకృష్ణ, నారాయణ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మదనపల్లి నుంచి తవళం మీదుగా నిమ్మనపల్లెకు ఆర్‌టిసి బస్సు సౌకర్యం సరైన సమయానికి లేదని, పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగస్తులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తవళం మీదుగా ప్రజల రాకపోకలకు అనుగుణంగా ఆర్‌టిసి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. తవళం గ్రామంలోని హౌసింగ్ లేఅవుట్‌లో జగనన్న పక్కాగృహాల కోసం కొంతమంది దరఖాస్తు చేసుకోగా, వారికి ఇప్పటివరకు పట్టాలను అందజేయకపోవడంపై సమస్యను ఎమ్మెల్యే దృష్టికి లబ్ధిదారులు తీసుకొచ్చారు. లబ్ధిదారులకు హౌసింగ్ లేఅవుట్‌లో ఇప్పటివరకు పట్టాలను ఇవ్వకపోవడంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. వెంటనే వారికి ఇళ్ల పట్టాలను అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, మండల వైసిపి ఇన్‌ఛార్జి ఆర్.ఐ రమణారెడ్డి, సర్పంచ్‌లు సుబ్రమణ్యం, చెంద్రాయుడు, నాయ కులు నరేంద్ర రెడ్డి, శశిధర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, నవీన్, రవీంద్ర, శంకర, గంగాధర, రవి, గోపాల్, నారాయణ, తహశీల్దార్ సిఆర్. మంజుల, ఎంపిడిఒ శేషగిరిరావు, ఎంఇఒ పద్మావతి, డిటి సిరాజుద్దీన్, ఎస్ఐ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



ఎస్‌పికి వినతిపత్రం అందిస్తున్న పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

అక్రమ అరెస్టులు ఆపాలి

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లా వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు అక్రమ అరెస్టులను ఆపాలని పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లాలో ఐటిడిపి కార్యకర్తలను అక్రమ అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఎస్‌పి గంగాధర్‌రావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఐటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి జి.నాగేంద్రనాయుడును, తంబళ్లపల్లెకు చెందిన సుదర్శన్‌రెడ్డిని ముందస్తు 41ఎ నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టు చేయడాన్ని ఎస్‌పికి తెలిపినట్లు చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుదన్నారు.సుప్రీంకోర్టు, హైకోర్టు నిబంధనల మేరకు ఏ వ్యక్తినైనా అరెస్ట్ చేసే ముందు 41ఎ నోటీసులు ఇచ్చి అరెస్టు చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా, మండల రూరల్ అధ్యక్షుడు మురికినాటి సుబ్బారెడ్డి , ఉపాధ్యక్షుడు రాంప్రసాద్ రెడ్డి , సర్పంచ్ వాసు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు 'మిట్స్'ను సందర్శించనున్న తైవాన్ డీన్‌లు

ప్రజాశక్తి-కురబలకోట

స్థానిక మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలను ఆసియా విశ్వవిద్యాలయం తైవాన్‌కు చెందిన ఐదు మంది డీన్‌లు శుక్రవారం సందర్శించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలోని అగ్రశ్రేణి 900 విశ్వవిద్యాలయాలలో ఒకటైన ఆసియా విశ్వవిద్యాలయం తైవాన్‌కు చెందిన ఐదుమంది డీన్‌లు శుక్రవారం కళాశాలను సందర్శిస్తున్నారని, చెప్పారు. తమ కళాశాల అకడమిక్ ఎక్సలెన్స్‌ను పెంచడానికి ఇంటర్న్‌షిప్‌లు, సహకార కార్యకలాపాలు, ఎంఎస్ ప్రోగ్రామ్‌లు, ఇతర వర్చువల్ సమగ్ర కార్యకలాపాలు వంటి అనేక విద్యా కార్యకలాపాలు గురించి చర్చ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. డాక్టర్ యింగ్‌హూయ్ చెన్- ఇంటర్నేషనల్ కాలేజ్ డీన్, డాక్టర్ జియున్-జోంగ్ వు కాలేజ్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సైన్సెస్ డీన్, డాక్టర్ చింగ్-హ్సీన్ హ్సు కాలేజ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ డీన్, డాక్టర్ చున్-వీ లిన్- కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్, డాక్టర్ చార్లెస్ సి.ఎన్. ఇండస్ట్రీ అకాడెమియా సహకారానికివాంగ్ డీన్ లు పాల్గొంటారని తెలిపారు.

టాస్క్‌ఫోర్స్ టీం అప్రమత్తంగా ఉండాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

సబ్ డివిజనల్ పరిధిలోని పోలీస్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని డిఎస్‌పి కేశప్ప తెలిపారు. ఎస్‌పి ఆర్.గంగాధర్‌రావు ఆదేశాల మేరకు ఎఎస్‌పి డాక్టర్ విబి.రాజ్‌కమల్ పర్యవేక్షణలో మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి స్పెషల్ టాస్క్ ఫోర్స్ నిమిత్తం ఇద్దరు కానిస్టేబుళ్లను నియమించినట్లు తెలిపారు. వారుప్రత్యేక శిక్షణ, డ్రెస్‌కోడ్ కలిగి ఉంటారని అన్నారు. సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడైనా శాంతి భద్రతల సమస్యలు ఏర్పడినప్పుడు, ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగినప్పుడు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రముఖ ప్రజా ప్రతినిధులు, విఐపి లు పర్యటించినప్పుడు వీరు బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ సత్యనారాయణ, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి కేశప్ప



సర్వర్ సమస్యను తహశీల్దార్‌కు వివరిస్తున్న ఎండియు ఆపరేటర్లు

సర్వర్ సమస్య పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

సర్వర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తహశీల్దార్ రఫీక్‌అహ్మద్ పేర్కొన్నారు. సర్వర్ సమస్య కారణంగా గురువారం మండల ఎండి యు ఆపరేటర్లు బియ్యం సరఫరా వాహనాలను తహశీల్దార్ కార్యాలయం వద్ద నిలిపివేశారు. ఈ సందర్భంగా ఆపరేటర్లతో తహశీల్దార్ మాట్లాడుతూ ఈ సమస్య మండలంలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా సర్వర్ల సమస్య నెలకొందన్నారు. సర్వర్ సమస్య కారణంగా బియ్యం సరఫరాకు మరికొన్ని రోజులు గడువు పెంపుకు కృషి చేస్తానని తెలిపారు. ఎండియు ఆపరేటర్లు మాట్లాడుతూ ఈనెల 17 వరకు బియ్యం పంపిణీకి గడువు ఇచ్చారని,గడువులోపు రేషన్ కార్డుదారులకు రేషన్ తీసు కోవాలని తెలిపారు. గడువులోగా రేషన్ తీసుకోని లబ్ధిదారులకు తాము బాధ్యులు కామని వారు తెలిపారు. సర్వర్ సమస్యతో సకాలంలో బియ్యం తీసుకోలేక పోతు న్నామని లబ్ధిదారులు వాపోతున్నారు.

అతివేగం ప్రమాదకరం : ఎస్ఐ

ప్రజాశక్తి-కలికిరి



మాట్లాడుతున్న ఎస్ఐ రహీముల్లా

అతివేగం అత్యంత ప్రమాదకరమని ఎస్ఐ రహీముల్లా వాహన దారులకు సూచించారు. పట్టణంలో పోలీసులు రోజూ వాహన తనిఖీలు నిర్వహి స్తున్నా, కొంత మంది యువత తమ వాహనాలను అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ, తమ ప్రాణాలతో పాటు అమాయాకుల ప్రాణాలతో కూడా చెలగాట మాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలలకు ఎటువంటి పరిస్థితిల్లోనూ వారి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వ కూడదని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సురెన్స్ లేకుండా ఎవరూ వాహనాలు నడపకూడదని చెప్పారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదం డ్రులపైన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. యువత భాద్యతతో మెలగాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని అన్నారు. మద్యం తాగి వాహ నాలు నడపడం, వింత శబ్దాలతో ద్విచక్రవాహనాల్లో తిరిగి ఇతరులకు ఇబ్బంది పెడితే క్రిమినల్ కేసులు బనాయిస్తామని స్పష్టం చేశారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి-చిట్వేలి

మండల పరిధిలోని తిమ్మయ్యగారిపల్లి పంచాయతీ అరుంధతి వాడకు చెందిన సంగటి నరసింహులు(42) గురువారం గ్రామీణఉపాధిహామీ పథకం పనిలోకి వెళ్ళగా హఠాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్ప కూలి పోయాడు. తోటి కూలీలు హుటాహుటిన ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎపిఒ చంద్రకళ, ఎంపిడిఒలు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వ తరపున అతనికి రావాల్సిన అన్ని రకాల సహాయాన్ని అందేలా చూస్తా మన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ఆస్పత్రికి తరలిం చినట్లు వైద్యులు తెలిపారు.

ఎంపిడిఒ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పెద్దతిప్పసముద్రం ఎంపిడిఒ గిరిధర్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని ఎంపిపి మహమ్మద్ పేర్కొన్నారు. ఎంపిడిఒ జన్మదిన వేడుకలను గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఆధర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంపిడిఒ సేవలు అభినందనీయమన్నారు. సమస్య పరిష్కారం వచ్చే ప్రజల పట్ల హుందాగా వ్యవహరిస్తారని అన్నారు. కార్యక్రమంలో మద్దయ్యగారిపల్లి ఎంపిటిసి సయ్యద్, ఎంపిడిఒ కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా 'బత్యాల' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-సుండుపల్లి




కేక్‌కట్ చేస్తున్న బత్యాల చెంగల్రాయుడు

నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్రాయుడు 68వ జన్మదిన వేడుకలను మండలంలోని పార్టీ కార్యాలయంలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కట్ చేసి పూలమాలలు, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి బిసి సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు, బాబు, మండలాధ్యక్షుడు కల్లేరెడ్డప్ప, తాతనేని శివకుమార్ నాయుడు, దామోదర్ నాయుడు, ఎర్రంరెడ్డి ,ప్రసాద్‌రాజు, జయరాం నాయక్, ఆనంద్ నాయక్, బెల్లాల రమణ, ప్రతాప్ రెడ్డి, బాగంపల్లె ఈసుబ్, జిగిలిరమణ, రామాంజులు, హబీబ్, మేకల మహబూబ్‌బాషా, చిన్నమరాజు, బాలయ్య, బాలాజీ నాయక్, సుబ్బరామయ్య, శ్రీనివాసులు నాయుడు, శ్రీనివాసులు, చాన్‌బాషా, పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ప్రజాశక్తి-నందలూరు



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను చూపుతున్న వేణుగోపాల్

విద్యుత్‌శాఖ నిర్లక్ష్య కారణంగా మండ లంలోని బిసి గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రమాద అంచుల్లో ఉన్నా రని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణు గోపాల్ అన్నారు. గురువారం ఆయన పాఠశాల సందర్శన సంద ర్భంగా పాఠశాల ఆవరణంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ రెండు అడుగుల ఎత్తులో ఉండడానికి చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రెండు అడుగుల ఎత్తులో ఉండటం వల్ల విద్యార్థులు ప్రమాదానికి లోనయ్యే ఆస్కారం ఉందని ఆయన అన్నారు. ఇంత నిర్లక్ష్యంగా విద్యుత్ శాఖ ఉండటం దారుణం అన్నారు. విద్యార్థులకు జరగడానికి జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. అధికారులు స్పందించి పది అడుగుల ఫినిషింగ్ వేయాలని డిమాండ్ చేశారు.

68 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-నందలూరు

నాగిరెడ్డిపల్లి సచివాలయం-3 పరిధిలోని ఇసుకపల్లి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా 68 మంది రోగులకు, గర్భిణులు, బాలింతలకు వైద్య సేవలు అందించినట్లు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఇసుకపల్లి అంగన్వాడీ కేంద్రం కూడా తనిఖీ చేసి పిల్లలకు వైద్య పరిక్షలు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి బిందు, ఎఎన్ఎం విజయకుమారి, ఆశలు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రంలో చిన్నారిని పరీక్షిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి